ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 37.8 । కనిష్ఠం 20.2
ఆదిలాబాద్
జిల్లా వార్తలు
5
ఆదివారం 14 మార్చి 2021



# పూర్వ విద్యార్థులందరూ హాజరుకావాలి

ఆదిలాబాద్‌అర్బన్, మార్చి13: జిల్లాకేంద్రంలోని పురాతన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 15, 16వ తేదీలలో న్యాక్‌బృందం సందర్శించనున్న దృష్ట్యా ఈ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ తప్పకుండా హాజరు కావాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బాలూరిగోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1957లో ఏర్పాటైన ఈ కళాశాలలో అనేక మంది చదివి ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. గత 3 సంవత్సరాలుగా న్యాక్‌బృందం ఈ కళాశాలను సందర్శించి బి గ్రేడ్‌లో ఈ కళాశాలను చేర్చి రూ.2కోట్ల నిధులు సైతం అందజేసిందని, దీని ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కళాశాలను మరోసారి బృందం సందర్శించనున్న దృష్ట్యా ఆ బృందం సలహా మేరకు పూర్వ విద్యార్థుల సంఘం ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. పూర్వ విద్యార్థుల అభిప్రాయ సేకరణలు కూడా బృందం సేకరించనుందని తప్పకుండా హాజరు కావాలని కోరారు. సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాల దశల వారీగా అభివృద్ధి చెందుతుందని మరింత అభివృద్ధి పర్చడం కోసం పూర్వ విద్యార్థుల కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఏ గ్రేడ్ సాధించే లక్ష్యంతో ముందు కెళ్తున్నట్లు చెప్పారు. బృందం పర్యటన సందర్భంగా కళాశాలలో ఏర్పాట్లన్నీ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గోవర్ధన్‌రెడ్డి

పూర్తి చేశామని అన్నారు. గతంలో న్యాక్‌బృందం అందజేసిన నిధులతో ప్రత్యేక గార్డెన్, లైబ్రెరీ, సీసీ కెమెరాలు, లైటింగ్ తదితర వసతులన్నీ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ టి.ప్రతాప్‌సింగ్, కోశాధికారి నవీన్‌యాదవ్, కార్యదర్శి సరితారాణి పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ డిగ్రీ కళాశాలకు ఘనమైన చరిత్ర

- నేడు న్యాక్ బృందం సందర్శన

ఆదిలాబాద్అర్బన్, మార్చి 14:జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఘనమైన చరిత్ర ఉంది. ఈ కళాశాల చరిత్ర 63ఏళ్లకు చేరుకుంది. ఈ కళాశాల అనేక మంది ప్రముఖులు, రాజకీయ వేత్తలు, అధ్యాపకులు, ఉద్యోగులను సమాజానికి అందజేసింది. ఘనమైన చరిత్ర దక్కించుకున్న ఆదిలాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ముచ్చటగా మూడవ సారి న్యాక్ బృందం సందర్శించనుంది. ఈ న్యాక్బృందం గుర్తింపుకు సైతం కళాశాల మరోసారి సిద్ధమైంది. ఆదిలాబాద్ పట్టణంలోని శాంతినగర్ కాలనీలో ఉన్న ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాల 1957 ఏప్రిల్ 1వ తేదీన స్థాపించబడింది. ప్రస్తుతం ఈ కళాశాలలో 870మంది విద్యార్థులు, 23 మంది అధ్యాపకులు ఉన్నారు. గతేడాది వరకు కేవలం ఆర్ట్స్, కామర్స్, సైన్స్ కోర్సులు మాత్రమే ఉండగా ప్రస్తుతం పీజీ కళాశాలకు రూపాంతరం చెందింది. జాతీయ స్థాయి గుర్తింపు జాబితాలో చోటు దక్కించుకోవడానికి కేంద్రం నుంచి నిధులు రాబట్టుకోవడానికి ఈ న్యాక్ గుర్తింపు తప్పని సరి. ఈ కళాశాల ఇప్పటికే రెండు సార్లు న్యాక్బృందం ద్వారా బీ గ్రేడ్ను సాధించింది. బీ గ్రేడ్ తర్వాత మరో సారి ఏ గ్రేడ్ను సాధించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గతంలో బీ గ్రేడ్ సాధించిన ఈ కళాశాలకు రూసా ద్వారా రూ.2కోట్ల నిధులు అందుకొని ఈ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్, అదనపు బిల్డింగ్, స్కిల్ డెవలప్మెంట్ లాబ్, 35వేల పుస్తకాలతో అతిపెద్ద గ్రంథాలయం ఏర్పాటు చేశారు. ఈ సారి ఏ గ్రేడ్ గుర్తింపు లభిస్తే దాదాపు ఈ కళాశాలకు రూ.5కోట్ల నిధులు వచ్చే అవకాశం ఉంది. ఈ నిధులతో కెమిస్ట్రీ బోటనీ, పీజీ కోర్సుల ఏర్పాటుతో పాటు మరికొన్ని కోర్సులు ఏర్పాటు చేసే యోచనలో పాలక వర్గం సిద్ధమవుతుంది. ఏగ్రేడ్ సాధించే దిశగా బృందం సూచించే సలహాలో భాగంగా ఇదివరకే ఈ కళాశాలలో పూర్వ విద్యార్థుల కమిటీని సైతం ఖరారు చేశారు.




జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల

**బృందం సందర్శన షెడ్యూలు..**

నేడు, రేపు డిగ్రీ కళాశాలను సందర్శించనున్న న్యాక్ బృందం సభ్యుల షెడ్యూల్ను ఆ కళాశాల ప్రిన్సిపాల్ ప్రతాప్సింగ్, పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్రెడ్డి విడుదల చేశారు. బెంగుళూరు నుంచి ఈ న్యాక్బృందం సోమవారం డిగ్రీ కళాశాలను సందర్శించనుంది. ఈ బృందానికి రాజస్థాన్, జోద్పూర్, జైనారాయణ వ్యాస్ యూనివర్సిటీ నుంచి వైస్ చాన్సలర్ డా.ప్రవీణ్ త్రివేది ఛైర్మన్గా వ్యవహరిస్తారు. ఒడిస్సాలోని బెర్హాంపూర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డా.జగల్ కిషోర్మిశ్రా మెంబర్ ఆఫ్ కో ఆర్డినేటర్గా వ్యవహరిస్తారు. మెంబర్గా మహారాష్ట్రలోని ముంబై ఎల్డీఎం కామర్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్కర్కోటి సారథ్యం వహిస్తారు. రెండు రోజుల పర్యటనలో వీరు కళాశాలలో జరుగుతున్న బోధన తీరు మౌళిక వసతుల కల్పన, కళాశాల విద్యార్థులతో మాటామంతి అనంతరం పూర్వ విద్యార్థులతో ప్రత్యేక భేటీ నిర్వహిస్తారు. కళాశాలకు ఏ గ్రేడ్ గుర్తింపునిస్తే రూసా నుంచి దాదాపు రూ.5కోట్ల నిధులతో పాటు జాతీయ స్థాయిలో కళాశాలకు మంచి గుర్తింపు లభించనుంది.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఆదిలాబాద్
జిల్లా వార్తలు
5
మంగళవారం 16 మార్చి 2021

# కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సహకరించాలి

- డిగ్రీ కళాశాలకు ఏ గ్రేడ్ లభించే విధంగా కృషి చేస్తాం
- న్యాక్‌బృందం చైర్మన్ డా.ప్రవీణ్ త్రివేది

ఆదిలాబాద్‌అర్బన్, మార్చి15: సుదీర్ఘ చరిత్ర కలిగిన ఆదిలాబాద్‌లోని డిగ్రీ కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు తమవంతు కర్తవ్యంగా పూర్తి సహాయ సహకారాలు అందజేయాలని న్యాక్‌బృందం చైర్మన్ డా.ప్రవీణ్ త్రివేది అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రానికి బెంగుళూరు నుంచి వచ్చిన న్యాక్‌బృందం సోమవారం శాంతినగర్‌లోని పురాతన డిగ్రీ కళాశాలను సందర్శించింది. ఈ కళాశాలలోని మౌలిక వసతులను, బోధన పద్ధతులను ఈ బృందం మొదట పరిశీలించిన అనంతరం కళాశాలలో పూర్వ విద్యార్థులతో ప్రత్యేక సమావేశమై కళాశాల చరిత్రపై వివరాలు సేకరించింది. పూర్వ విద్యార్థులు ఈ కళాశాల అభివృద్ధి చరిత్రపై బృందం సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాక్‌బృందం చైర్మన్ మాట్లాడుతూ మొదటగా ఈ కళాశాలలో కేవలం ఇంటర్మీడియట్ ఆ తర్వాత డిగ్రీ కళాశాలగా రూపాంతరం చెంది దశల వారీగా అభివృద్ధి చెందుతూ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలగా అభివృద్ధి చెంది న్యాక్‌బృందంతో బి. గ్రేడ్‌ను సాధించిందని, బి గ్రేడ్‌లో అందిన ఆర్థిక సహాయం వల్ల మరింత అభివృద్ధి చెందిందని ప్రస్తుతం ఈకళాశాల ఏ గ్రేడ్‌కు చేరి సైన్స్ డిగ్రీ కళాశాలగా రూపొంతరం చెందేందుకు తమవంతుకృషి చేస్తామన్నారు. ఈ కళాశాలలో చదివి ఎంతో ఉన్నత పదవులను పొందిన పూర్వ విద్యార్థులు కూడా ఈ కళాశాలకు తమవంతు సహాయ సహకారాలు అందించారన్నారు. ఈ కళాశాలలో చదివి ఉన్నతులైనందుకు తమకు రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని ఈ కళాశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని పూర్వ విద్యార్థులు బాలూరి గోవర్ధన్‌రెడ్డి, టీఎన్జీవోస్ అధ్యక్షులు అశోక్, బీజేపీ నాయకురాలు సుహాసినిరెడ్డి, రిటైర్డ్ తహసీల్దార్ దామోదర్ తదితరులు బృందానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా న్యాక్ బృందం మెంబర్ ఆఫ్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ జుగద్ కిషోర్‌మిశ్రా, సభ్యులు గోపాల్‌కర్‌కోటిలు మాట్లాడుతూ అందరు సహకరిస్తే కళాశాల అభివృద్ధి చెందుతుందన్నారు. వృత్తి నైపుణ్యాభివృద్ధి కోర్సులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనంతరం ఈ కళాశాల మొదటి బ్యాచ్ విద్యార్థి రిటైర్డ్ తహసీల్దార్‌ను ఘనంగా శాలువాలతో సత్కరించారు. అనంతరం ఈ బృందం కళాశాలలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులతో సమావేశమై బోధన విధానంపై ఆరా తీశారు.


కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న న్యాక్ కమిటీ చైర్మన్

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY





# 'ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్వహణ భేష్'

ఆదిలాబాద్‌అర్బన్, మార్చి16: రెండు రోజుల సందర్శన నిమిత్తం బెంగుళూరు నుంచి జిల్లా కేంద్రంలోని పురాతన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన న్యాక్‌బృందం కళాశాల నిర్వహణ తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేసింది. రెండో రోజు మంగళవారం కూడా కళాశాలలోని పలు సమస్యలను వసతులను పరిశీలించింది. కళాశాలలో ఎన్‌సీసీ నిర్వహణ తీరు, ర్యాగింగ్, ఉమెన్స్ ఎంపోర్‌మెంట్, ప్లేస్‌మెంట్ తదితర వాటిపై నివేదికను సేకరించింది. కళాశాలలో అన్ని వసతులు ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని ఈ కళాశాలలో మరికొన్ని వసతులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బృందం అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇందులో కళాశాల ప్రిన్సిపాల్ ప్రతాప్‌సింగ్, బృందం సభ్యులు డా.జగత్‌కిషోర్‌మిశ్రా, గోపాల్‌కల్‌కోటిలతో పాటు పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్, నర్సింగ్‌రావు, తిరుపతి తదితరులున్నారు.

ఈనాడు
ఆదిలాబాద్
శుక్రవారం మార్చి 12, 2021

# న్యాక్ బృందం షెడ్యూల్ ఖరారు

**పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల పర్యటనకు బెంగళూరు నుంచి వస్తున్న న్యాక్ బృందం షెడ్యూల్ ఖరారైంది. 15, 16వ తేదీల్లో కళాశాలను ముగ్గురు సభ్యుల బృందం సందర్శిస్తుందని ప్రిన్సిపల్ ప్రతాప్‌సింగ్ తెలిపారు. ఈ బృందానికి రాజస్థాన్ జోధ్‌పూర్ జైనారాయణ్ వ్యాస్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ డా. ప్రవీణ్ త్రివేది ఛైర్మన్‌గా వ్యవహరిస్తుండగా.. మెంబర్‌ఆఫ్ కో-ఆర్డినేటర్‌గా ఒడిశాలోని బెరహమ్‌పూర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డా. జుగల్ కిశోర్ మిశ్ర, మెంబర్‌గా మహారాష్ట్రలోని ముంబై ఎంపీఎం కామర్స్ అండ్ సైన్సు కళాశాల ప్రిన్సిపల్ డా. గోపాల్‌కల్‌కోటి సారథ్యం వహిస్తున్నారని వివరించారు. రెండు రోజుల పర్యటనలో బోధనతీరు, మౌలిక వసతుల కల్పన, కళాశాల విద్యార్థులతో మాటామంతి, పూర్వ విద్యార్థులతో భేటీ వంటివి ఉంటాయని తెలిపారు. న్యాక్ గుర్తింపు లభిస్తే రాష్ట్రీయ ఉచ్ఛతర్ శిక్షా అభియాన్(రూసా) నుంచి నిధులు వస్తాయని, జాతీయస్థాయిలోనూ కళాశాలకు గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు.

ఈనాడు
ఆదిలాబాద్
ఆదివారం మార్చి 14, 2021 5

# రేపటి న్యాక్ భేటీకి హాజరుకావాలి

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే: ఆదిలాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించే న్యాక్ బృందం భేటీకి పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కళాశాల అలుమిని అధ్యక్ష, కార్యదర్శులు బాలూరి గోవర్ధన్‌రెడ్డి, ఎ.వెంకటట్ పిలుపునిచ్చారు. అలుమిని ప్రతినిధులు శనివారం కళాశాలలో ఏర్పాట్లను పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. న్యాక్ బృందం ముందు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, ఉన్నత స్థానాల్లో ఉన్నవారు, కళాశాల అభ్యున్నతికి పాటుపడాలనుకున్న వారంతా పెద్దఎత్తున హాజరుకావాలని కోరారు. సమావేశంలో ప్రిన్సిపల్ టి.ప్రతాప్‌సింగ్, వైస్ ప్రిన్సిపల్ కె.రఘునాథ్, అలుమిని కోశాధికారి నవీన్ యాదవ్, మహిళా కార్యదర్శి సవితాదేవి తదితరులున్నారు.



మాట్లాడుతున్న పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, తదితరులు

ఈనాడు
ఆదిలాబాద్
సోమవారం మార్చి 15, 2021 

కళాశాల సేవలో..

# మేము సైతం

ముందుకొచ్చిన పూర్వ విద్యార్థులు

**న్యూస్‌టుడే, పాలనాప్రాంగణం:** తమను ఇంత వారిని చేసిన కళాశాలకు తమవంతు తోడ్పాటు అందించేందుకు నడుం బిగించారు ఆదిలాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు. కిందటిసారి న్యాక్ బృందం ఎత్తిచూపిన లోపాలను సవరించే దిశగా చర్యలు ముమ్మరం చేశారు. ఇప్పటికే విరాళాల రూపంలో సహచరులు ఇచ్చిన సొమ్ముతో పలు సౌకర్యాలను సమకూర్చారు. సోమవారం కళాశాల సందర్శనకు న్యాక్ బృందం రానుంది.

ఒకప్పటి ఉమ్మడి జిల్లా కేంద్రంలో ఉన్నత చదువుకు కేంద్ర బిందువుగా ఉన్న ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల న్యాక్(నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్) బృందం రానుంది. ఆ బృందం ఇచ్చే గ్రేడ్‌ను బట్టి కళాశాలకు రూసా(రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్) కింద నిధులు విడుదలవుతాయి. మంచి గ్రేడ్ వస్తే కళాశాలకు జాతీయస్థాయిలోనూ గుర్తింపు లభిస్తుంది. ఇదివరకు రెండుసార్లు కళాశాలను సందర్శించిన న్యాక్ బృందం బి గ్రేడ్‌ను ఇచ్చింది. చివరి సారిగా 2016 డిసెంబరులో కళాశాలను సందర్శించిన న్యాక్ సభ్యులు పూర్వవిద్యార్థుల భాగస్వామ్యం లేకపోవడాన్ని ప్రశ్నించింది. వారి భాగస్వామ్యం పెంచాలని సూచించింది. ఇది గమనించిన ప్రస్తుత ప్రిన్సిపల్ ప్రతాప్ సింగ్‌తో సహా ఆరుగురు అధ్యాపకులు పూర్వ విద్యార్థులే కావడంతో సామాజిక మాధ్యమ వేదికగా 'తొలుత జీడీసీ, ఆదిలాబాద్ అలుమిని' పేరిట వాట్సాప్ గ్రూపును తయారు చేశారు. ఆ గ్రూపు సాయంతో పూర్వ విద్యార్థులను ఒకచోట చేర్చేందుకు ప్రయత్నం చేశారు. మూడునెలల కిందట ఏర్పడ్డ గ్రూపులో ఇపుడు 231 మంది సభ్యులుగా చేర్చారు. ఈ సంఘం అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన బాలూరి గోవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎ.వెంకట్ వ్యవహరిస్తున్నారు.

## రూ.లక్ష సేకరణ

పూర్వ విద్యార్థులు తమ వంతుగా ముందుకొచ్చి రూ.లక్ష వరకు విరాళంగా ఇచ్చారు. వాటితో కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు సేద తీరేలా బెంచీలు ఏర్పాటు చేశారు. ఇంకుడు గుంతల ప్రాధాన్యం గుర్తించి రెండింటిని నిర్మించారు. పార్కింగ్ కోసం సైకిల్ స్టాండును విస్తరించారు. కళాశాల ముఖద్వారం ముందు చూడగానే ఆకట్టుకునేలా పచ్చని గడ్డితో సొబగులు అద్దించారు. రేలింగ్‌తో కూడిన ర్యాంపు, వర్మీకంపోస్టు కేంద్రం ఏర్పాటు చేయించారు. కళాశాలలో 35 వేల పుస్తకాలతో ఉన్న గ్రంథాలయం వినియోగించుకునేలా చర్యలు చేపట్టారు. పూర్వ విద్యార్థులలో రాజకీయవేత్తలు, ప్రజాప్రతినిధులు, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, టీచర్లు, ఉద్యోగులుగా ఉన్నారు. వారందరిని భాగస్వాములను చేసి కళాశాలకు తమ తోడ్పాటునందించేలా తమవంతు పాత్రను పోషిస్తున్నారు అలుమిని ప్రతినిధులు. ప్రాంగణ నియామకాలు జరిగేలా ప్రోత్సహించేలా చూస్తున్నారు. సోమవారం పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు. ఏర్పాట్లను ప్రిన్సిపల్ టి.ప్రతాప్‌సింగ్, వైస్ ప్రిన్సిపల్ కె.రఘునాథ్, అలుమిని కోశాధికారి నవీన్‌యాదవ్, మహిళా కార్యదర్శి సవితాదేవి పర్యవేక్షించారు.



ఏర్పాటు చేయించిన పచ్చిక

## నేడు న్యాక్ బృందం రాక

న్యాక్ బృందం ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సోమ, మంగళవారం సందర్శించనుంది. ఇందుకోసం కళాశాల విద్యార్థులు ఘనస్వాగతం పలికేందుకు సన్నద్ధమయ్యారు. తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబమైన బతుకమ్మ ఆట.. పాటలతో వారిని స్వాగతించేలా ఏర్పాట్లు పూర్తిచేశారు. క్రమశిక్షణ, దేశభక్తికి మారుపేరుగా నిలిచే ఎన్‌సీసీ క్యాడెట్లు గౌరవ మర్యాదలతో వారిని కళాశాలలోకి ఆహ్వానించనున్నారు. ఉదయం 9 గంటలకు కళాశాలను సందర్శించే న్యాక్ బృందం మధ్యాహ్నాం వేళ పూర్వవిద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులతో సమావేశం కానుంది. ఉదయం పూట కళాశాల అధ్యాపక బృందంతో భేటీ అయి కళాశాల గురించి ఆరాతీయనున్నారు. మంగళవారం కళాశాలలోని వసతులపై దృష్టి సారించనున్నారు.

## 21 పరిశోధనలు.. 25 పురస్కారాలు



**డా.ప్రవీణ్ త్రివేది, న్యాక్ బృందం ఛైర్మన్**

ప్రస్తుత న్యాక్(నేషనల్ అసిసెమెంట్, అక్రిడిటేషన్ కౌన్సిల్) త్రిసభ్య కమిటీకి ఛైర్మన్‌గా రాజస్థాన్ జోధ్‌పూర్ జైనారాయణ్ వ్యాస్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అయిన డా.ప్రవీణ్ త్రివేది వ్యవహరిస్తున్నారు. బాటనీ విభాగ అధిపతిగా దేశ, విదేశాల్లో ప్రఖ్యాతి గడించడం విశేషం. ఇప్పటికే 173 పుస్తకాలు రాసి, వాటిని ఎడిట్ చేసి ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్న వ్యక్తిగా గుర్తింపు పొందారు. 44 మంది పీహెచ్‌డీ విద్యార్థులకు గైడ్‌గా.. 15 దేశాల ఆహ్వానం మేరకు వృక్షశాస్త్ర సెమినార్‌లలో పాల్గొన్న ఘనత ఆయనది. ప్రధాని చేతుల మీదుగా ఇతర ప్రముఖులు, సంస్థల నుంచి 25 పురస్కారాలు అందుకున్నారు. అంతేకాదు భారత వృక్షశాస్త్ర విభాగం ఈయన పేరిట 2019 నుంచి డా.పి.సి. త్రివేది మెడల్‌ను అందజేస్తోంది. అంతటి ఖ్యాతి గడించిన వ్యక్తి డిగ్రీ కళాశాలకు రానుండటం విశేషమే. న్యాక్ బృందంలో మెంబర్‌ఆఫ్ కో-ఆర్డినేటర్‌గా ఒడిశాలోని బెరహమ్‌పూర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డా.జుగల్ కిశోర్ మిశ్రా, మహారాష్ట్రలోని ముంబై ఎంపీఎం కామర్స్ అండ్ సైన్సు కళాశాల ప్రిన్సిపల్ డా.గోపాల్‌కలకోటి మెంబర్‌గా ఉన్నారు.

ఈనాడు
ఆదిలాబాద్
మంగళవారం మార్చి 16, 2021 

# న్యాక్ బృందానికి ఘనస్వాగతం

**పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే:** ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బెంగుళూరు నుంచి వచ్చిన న్యాక్ బృందం సోమవారం సందర్శించింది. వారికి కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. న్యాక్ బృంద ఛైర్మన్‌గా డా.ప్రవీణ్ త్రివేది సారథ్యంలో మెంబర్ ఆఫ్ కో-ఆర్డినేటర్ డా.జుగల్ కిషోర్ మిశ్రా, సభ్యులు డా.గోపాల్ కల్‌కోటి ఉదయం కళాశాలకు చేరుకున్నారు. ప్రిన్సిపల్ టి.ప్రతాప్‌సింగ్, ఆయా విభాగాధిపతులు సబ్జెకుల గురించి వివరించారు. అనంతరం విభాగాలను సభ్యులు పరిశీలించారు. సౌకర్యాలపై ఆరాతీశారు. మధ్యాహ్నం పూర్వ విద్యార్థులు, కళాశాల విద్యార్థులతో సమావేశమయ్యారు. వెనకబడ్డ ప్రాంతంతో పాటు బడుగు, బలహీన వర్గాల వారు అత్యధికంగా ఉండే కళాశాలకు మెరుగైన గ్రేడు ఇవ్వాలని పూర్వ విద్యార్థులు కోరారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ.. న్యాక్ స్వతహాగా కళాశాల వారు సమర్పించిన దస్త్రాలను చూసి 70శాతం మార్కులు ఇస్తారని, తాము 30శాతం మార్కులు మాత్రమే వేస్తామన్నారు. కళాశాలలో వసతులు, బోధన, నిర్వహణ చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. తమ వంతుగా కళాశాల అభివృద్ధి కోసం న్యాక్‌కు సూచనలు చేస్తామని భరోసానిచ్చారు. పూర్వవిద్యార్థుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోవర్ధన్‌రెడ్డి, వెంకట్, పుర అధ్యక్షుడు ప్రేమేందర్, జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు బేత రమేష్ తదితరులు త్రిసభ్య కమిటీ సభ్యులను సత్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. మంగళవారం కూడా కమిటీ సభ్యులు కళాశాలలో ఆయా విభాగాలను పరిశీలించనున్నారు. ఉన్నతవిద్య సంయుక్త సంచాలకులు యాదగిరి న్యాక్ బృందాన్ని కలసి రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యకు చేస్తున్న కృషిని వివరించారు.



పూర్వ విద్యార్థులతో న్యాక్ బృందం

ఈనాడు
ఆదిలాబాద్
బుధవారం మార్చి 17, 2021


# ముగిసిన న్యాక్ బృందం పర్యటన

**పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే:** ఆదిలాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బెంగళూరు నుంచి వచ్చిన న్యాక్ బృందం పర్యటన మంగళవారం ముగిసింది. తొలిరోజున విద్యార్థులతో, పూర్వ విద్యార్థులతో పాటు కళాశాలల వసతులపై ఆరా తీసిన త్రిసభ్య కమిటీ రెండో రోజున ఆయా విభాగాలను పరిశీలించింది. సభ్యులు అధ్యాపకులతోనూ సమావేశమయ్యారు. న్యాక్ బృందానికి సారథ్యం వహించిన ఛైర్మన్ డా.ప్రవీణ్ త్రివేది, సభ్యులు జుగల్ అగ్రవాల్, గోపాల్ కల్కోటి తాము గమనించిన అంశాలకు సంబంధించి రహస్య నివేదిక సీల్డ్ కవర్‌ను కళాశాల ప్రిన్సిపల్ ప్రతాప్‌సింగ్ అందజేశారు. అదే సమచారాన్ని న్యాక్‌కు ఇవ్వనున్నారు. రెండు, మూడు రోజుల్లో న్యాక్ నుంచి గ్రేడ్ ఏది కేటాయించారో తెలుస్తుంది. అప్పటివరకు సీల్డ్ కవరు తెరవద్దని కమిటీ సభ్యులు చెప్పడంతో.. ఇంతకీ ఆ కవర్‌లో ఏముందోననే ఉత్కంఠ నెలకొంది.

నమస్తే తెలంగాణ
ఆదిలాబాద్
ఆదివారం 14 మార్చి 2021 పేజీలు: 8
వాతావరణం గరిష్ఠం 37.8° కనిష్ఠం 20.2°

# ఏ గ్రేడ్ లక్ష్యంగా..

ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల

## శాంతినగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది కసరత్తు



- రేపు, ఎల్లుండి న్యాక్ బృందం సందర్శన
- ఇప్పటికే రెండుసార్లు బీ గ్రేడ్
- మొదటిరోజు పూర్వ విద్యార్థులతో సమావేశం
- రెండో రోజు వివిధ వసతులపై ఆరా
- ఏ గ్రేడ్ వస్తే అందనున్న రూ.5 కోట్ల నజరానా

**ఆదిలాబాద్ జిల్లా** కేంద్రంలోని శాంతినగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రేపు, ఎల్లుండి న్యాక్ బృందం సభ్యులు పర్యటించనున్నారు. ఇప్పటికే గతంలో రెండు సార్లు సభ్యులు పర్యటించి కాలేజీకి బీ గ్రేడ్ ఇచ్చారు. ఈ సారి ఏ గ్రేడ్ సాధించేందుకు అధ్యాపకులు ప్రయత్నిస్తున్నారు. ఏ గ్రేడ్ వస్తే కళాశాలకు గుర్తింపుతోపాటు భారీ మొత్తంలో నిధులు అందనున్నాయి. కాగా.. విద్యార్థులు, అధ్యాపకుల సామర్థ్యం, మౌలిక వసతులను పరిశీలించి గ్రేడ్‌ను ప్రకటించనున్నారు. ఆరు దశాబ్దాలుగా ఎందరినో ఉన్నతులుగా తీర్చిదిద్దిన కళాశాలకు ఈసారి ఏ గ్రేడ్ వస్తుందని అధ్యాపకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. **- ఆదిలాబాద్ రూరల్, మార్చి 13**

+



# ఏ గ్రేడ్ లక్ష్యంగా..

- శాంతినగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది కసరత్తు
- రేపు, ఎల్లుండి న్యాక్ బృందం సందర్శన
- ఇప్పటికే రెండుసార్లు బీ గ్రేడ్
- మొదటిరోజు పూర్వ విద్యార్థులతో సమావేశం
- రెండో రోజు వివిధ వసతులపై ఆరా
- ఏ గ్రేడ్ వస్తే అందనున్న రూ.5 కోట్ల నజరానా

**ఆదిలాబాద్ రూరల్, మార్చి 13:** ఉమ్మడి ఆదిలాబాద్ శాంతినగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మొదటిది. గతంలో ఇందులో వేలాది మంది చదువుకొని నేడు అత్యున్నత పదవుల్లో ఉన్నారు. రాజకీ యం, ఇంజినీరింగ్, వైద్యం ఇలా అనేక రంగాల్లో ఈ కళాశాలలో చదివిన వారు ఉన్నారు. 1957లో సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలగా దీన్ని ఏర్పాటు చేశారు. 2019లో సైన్స్ డిగ్రీ కళాశాలగా మారుస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. మాజీ మంత్రి సీఆర్ఆర్, ఎమ్మెల్యే జోగు రామన్న, మాజీ ఎంపీ జీ నగేశ్, బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, హైకోర్టు రిటైర్డ్ జడ్జిలు చంద్రయ్య, చంద్రకుమార్ ఈ కళాశాలలోనే చదివారు. ప్రస్తుత ప్రిన్సిపాల్ ప్రతాప్‌సింగ్ కూడా ఇక్కడే చదివారు. కళాశాలలో 23 మంది అధ్యాపకులు పనిచేస్తున్నారు. ప్రస్తుతం కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 277, ద్వితీయ సంవత్సరంలో 290, తృతీయ సంవత్సరంలో 306 మంది చదువుతున్నారు. ప్రస్తుతం బీజడ్సీ తెలుగు, ఉర్దూ, ఇంగ్లిష్ మీడియాల్లో, ఎంపీసీ, ఎంపీసీఎస్‌లు ఇంగ్లిష్ మీడియంలో నడుస్తున్నాయి. సుమారు 15 ఎకరాల సువిశాల స్థలంలో కళాశాల ఏర్పాటు కావడంతో నేటి అవసరాలకు తగ్గట్లుగా కళాశాలలో నూతన భవనాలు, మైదానం, ఎన్‌సీసీ పరేడ్ మైదానం, గార్డెన్ ఏర్పాటు చేశారు. మొత్తం 56 తరగతి గదులు అందుబాటులో ఉండగా, వీటిలో కెమిస్ట్రీ, బాటనీ ల్యాబ్‌లు, కంప్యూటర్ ల్యాబ్, ఇంగ్లిష్ ల్యాబ్, టీఎస్‌కేసీ, క్యాంటీన్ ఉన్నాయి. ఇవే కాకుండా కళాశాల విద్యార్థుల కోసం సువిశాలమైన ఆటస్థలం అందుబాటులో ఉంది. దీనికి తోడు యువతకు రెండు ఎన్‌సీసీ యూనిట్లు, ఎన్ఎస్ఎస్‌లలో శిక్షణ ఇవ్వడానికి ప్రత్యేక యూనిట్లు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా విద్యార్థులు పాఠ్యాంశాలను వినడానికి అవసరమైన వర్చువల్ ఇంటర్‌నెట్ కూడా కళాశాలలో అందుబాటులో ఉంది.



ఆదిలాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని కంప్యూటర్‌ల్యాబ్

## రెండు సార్లు బీ గ్రేడ్..

కళాశాలలో ఉన్న వసతుల ఆధారంగా 2006, 2014ల్లో న్యాక్ బృందం( నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్) బీ గ్రేడ్ ఇచ్చింది. ఈ సారి ఎలాగైనా ఏ గ్రేడ్ సాధించాలనే ఉద్దేశంతో ప్రిన్సిపాల్, సిబ్బంది కృషి చేస్తున్నారు. ఇప్పటికే కళాశాలను పూర్తిగా తీర్చిదిద్దారు. ఈ నెల 15,16తేదీల్లో న్యాక్ బృందం రానుండడంతో ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందు కోసం పూర్వ విద్యార్థుల సహాయం తీసుకుంటున్నారు. విద్యార్థుల వాహనాలు నిలపడానికి ఎమ్మెల్యే జోగు రామన్న షెడ్‌ను మంజూరు చేయగా, పూర్వ విద్యార్థుల కమిటీ రూ.50వేలతో కళాశాల ప్రాంగణంలో పార్కును ఏర్పాటు చేసింది. ఇలా న్యాక్ బృందం వచ్చేలోగా కళాశాలను సుందరంగా తీర్చిదిద్దడానికి అధ్యాపకులు, ప్రిన్సిపాల్ కష్టపడుతున్నారు. గతంలో బీ గ్రేడ్ వచ్చిన సందర్భంగా రూసా(రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్) నుంచి కళాశాల అభివృద్ధికి రూ.2కోట్లు మంజూరయ్యాయి.

## ఏ గ్రేడ్ కోసం ప్రయత్నం..

గతంలో రెండు సార్లు బీ గ్రేడ్ సాధించిన కళాశాల ఈ సారి న్యాక్ తనిఖీల్లో ఏ గ్రేడ్ సాధించాలనే పట్టుదలతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఉన్నారు. ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు. గతంలో రూసా విడుదల చేసిన నిధులతో నాలుగు తరగతి గదులతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. ఏ గ్రేడ్ సాధిస్తే జాతీయ స్థాయిలో కళాశాలకు గుర్తింపు రావడంతో పాటు, రూ.5కోట్లు విడుదలయ్యే అవకాశం ఉంది. మొదటి రోజు పర్యటనలో భాగంగా న్యాక్ బృందం పూర్వ విద్యార్థులతో సమావేశం కానుంది. రెండో రోజు కళాశాలలో మౌలిక వసతులు, విద్యార్థుల సామర్థ్యాలను, టెక్నాలజీ ఉపయోగిస్తున్నరా లేదా అనే విషయాలపై ఆరా తీయనున్నారు. డిజిటల్ తరగతులు ఉన్నాయా..లేదా అనే విషయాలను పరిశీలిస్తారు.

## జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుంది..



**న్యాక్‌బృందం** గుర్తింపు ఇస్తే కళాశాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుంది. రెండు రోజుల పాటు న్యాక్ బృందం కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకుల సామర్థ్యం, మౌలిక వసతులు లాంటి అనేక విషయాలను పరిశీలిస్తుంది. ఈ ఏడాది న్యాక్ బృందం ఏ గ్రేడ్ ఇవ్వాలనే ఉద్దేశంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. న్యాక్ గుర్తింపుతో కళాశాలకు నిధులు సమకూరుతాయి. వీటి ద్వారా కళాశాలలో మరిన్ని వసతులు కల్పించే అవకాశం కలుగుతుంది. **-టీ ప్రతాప్‌సింగ్, కళాశాల ప్రిన్సిపాల్**

## గతంలో కంటే వసతులు మెరుగయ్యాయి..



**నేను ఇదే** కళాశాలలో చదివా. ప్రస్తుతం ఇక్కడే పీడీగా పనిచేస్తున్నా. గతంలో కంటే విద్యార్థులకు మెరుగైన వసతులు కళాశాలలో ఉన్నాయి. విద్యార్థులకు ఆట స్థలం, జిమ్‌తో ప్రతి రోజూ వ్యాయామం చేసే అవకాశం దక్కింది. దీనికి తోడు అత్యుత్తమ డిజిటల్ లైబ్రరీ, వర్చువల్ క్లాస్‌రూమ్స్, రెండు కంప్యూటర్ ల్యాబ్‌లు అందుబాటులోకి వచ్చాయి. దీంతో విద్యార్థులు ప్రశాంతంగా తమ చదువులపై దృష్టి సారిస్తున్నారు. **- అనిత, పీడీ**

## బోధన చాలా బాగుంది..



**కళాశాలలో** వివిధ సబ్జెక్టుల్లో నిపుణులైన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారు. చాలా చక్కగా నూతన పద్ధతుల ద్వారా బోధన సాగిస్తున్నారు. దీంతో పాఠ్యాంశాలు సులభంగా అర్థమవుతున్నాయి. విద్యార్థులు కష్టపడితే మంచి ఫలితాలు సాధిస్తారు.

**-సయ్యద్ వసీం, బీజడ్సీ తృతీయ సంవత్సరం**

## అన్ని వసతులు కల్పించారు..



**ప్రభుత్వ** కళాశాల ఎలా ఉంటుందో.. అనుకున్నాం.. కానీ ఇక్కడ చాలా బాగుంది. అన్నిరకాల వసతులు అందుబాటులో ఉన్నాయి. చదువుకోవడానికి ఆన్‌లైన్ సౌకర్యం కూడా కల్పించారు. గ్రంథాలయం కూడా అందుబాటులో ఉంది. తరగతుల్లో బోధన కూడా చాలా బాగుంది. ప్రతి విషయాన్ని చక్కగా చెబుతున్నారు.

**- పీ నందిని, ప్రథమ సంవత్సరం**

## ఆల్ రౌండ్ డెవలప్‌మెంట్



**విద్యార్థులకు** చదువుతో పాటు క్రీడలు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్‌లాంటి వివిధ రకాల శిక్షణ ఇస్తున్నారు. వారానికి ఒక రోజు ఎన్‌సీసీలో శిక్షణ ఇస్తారు. ఎన్ఎస్ఎస్ క్యాంపులు నిర్వహించి సామాజిక సేవ చేయడంలో ఉన్న ఆనందాన్ని చూపిస్తున్నారు. ఆటల్లోనూ యూనివర్సిటీ పోటీల్లో రాణించే అవకాశం కల్పిస్తున్నారు. సామాజిక సేవపై కూడా అవగాహన కల్పిస్తున్నారు.

**- జీ జయ, ప్రథమ సంవత్సరం**

నమస్తే తెలంగాణ

ఆదిలాబాద్

మంగళవారం 16 మార్చి 2021 పేజీలు: 8

వాతావరణం గరిష్ఠం 37.3° కనిష్ఠం 22.0°




డిగ్రీ కళాశాలలో న్యాక్ బృందం

పరిశీలన

పూర్వ విద్యార్థులతో ప్రత్యేక సమావేశం

ఆదిలాబాద్ రూరల్ : తెలుగు విభాగంలో రిజిస్టర్లను పరిశీలిస్తున్న న్యాక్ బృందం సభ్యులు


-2లో..


# డిగ్రీ కళాశాలలో న్యాక్‌బృందం పరిశీలన

## పూర్వ విద్యార్థులతో ప్రత్యేక సమావేశం

ఆదిలాబాద్ రూరల్, మార్చి 15: జిల్లాకేంద్రంలోని శాంతినగర్‌లో ఉన్న ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలను న్యాక్ బృందం సోమవారం తనిఖీ చేసింది. ఉదయం 8.30 గంటలకు సభ్యులు జోధపూర్ వైస్‌చాన్స్‌లర్ డా. పీ.సీ.త్రివేది, ఒడిశాలోని బరంపూర్ ప్రొఫెసర్ జుగల్‌కిశక్షర్ మిశ్రా, ముంబైకి చెందిన ప్రొఫెసర్ గోపాల్ కల్కోటి చేరుకోగా కాలేజీ ప్రిన్సిపాల్ ప్రతాప్ సింగ్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అనంతరం ఎన్‌సీసీ కెడేట్లు గౌరవవందనం స్వీకరించారు. ముందుగా ప్రిన్సిపాల్, విద్యార్థులు, అధ్యాపకులు, కోర్సులు, మౌలికవసతులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఒక్కో హెచ్‌వోడీల వసతులు, విద్యార్థుల సామర్థ్యాలు, కోర్సుల అనంతరం విద్యార్థులు సాధించిన విజయాలపై క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి అంశాన్నీ సభ్యులు జాగ్రత్తగా పరిశీలిస్తూ మార్కులు వేసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థుల సమావేశాన్ని నిర్వహించి వారి అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ డా.పీ.సీ. త్రివేది మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల కమిటీని రిజిస్ట్రేషన్ చేయించి, కళాశాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రత్యేకంగా వెబ్‌సైట్ ఏర్పాటు చేసి పూర్వ విద్యార్థులందరూ అందులో చేరేలా చేసి విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, బుక్స్, పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించడం, పార్కుల అభివృద్ధి, కళాశాలలో క్రీడావసతుల లాంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే జోగు రామన్న ఇదే కళాశాల విద్యార్థి కావడంతో ఆయనతో మాట్లాడి ఎమ్మెల్యే ఫండ్స్ నుంచి నిధులు విడుదల చేయించి కళాశాలలో మరిన్ని మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, వెంకట్, టీఎన్‌జీవో సంఘం అధ్యక్షుడు నంద అశోక్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

అనుదినం... జనస్వరం

ఆదిలాబాద్

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సోమవారం 15 మార్చి 2021

# నేడు జిల్లాకు న్యాక్ బృందం రాక

## • ఏ గ్రేడు తీసుకువచ్చేందుకు పూర్వ విద్యార్థుల కృషి

**నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అతిపెద్ద డిగ్రీ కళాశాల ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని శాంతినగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు) ఆదిలాబాద్. దీనిని నేడు న్యాక్ బృందం పరిశీలించనుంది. 1957 ఏప్రిల్ 1న 15 ఎకరాల విస్తీర్ణంలో కళాశాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ కళాశాలలో 870 మంది విద్యార్థులు చదువుతున్నారు. 23 మంది అధ్యాపకులు బోధన చేస్తున్నారు. ప్రారంభంలో ఆర్ట్స్, కామర్స్ కోర్సుల్లో బోధన జరిగేది. ఆ తరువాత సైన్స్ కళాశాలగా రూపాంతరం చెందింది. దీంతో జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కించుకోవాలంటే న్యాక్ (నేషనల్ అస్సెస్మెంట్ అక్రిడిటేషన్ కౌన్సిల్) గుర్తింపు తప్పనిసరి. ఈ కళాశాల ఇప్పటికే రెండు సార్లు (బి) గ్రేడు సాధించింది. మొదటి సారి 2014లో, రెండోసారి 2016లో న్యాక్ బృందం కళాశాలను సందర్శించింది. మళ్లీ ఈ ఏడాది న్యాక్ బృందం సందర్శించనుంది. గతంలో న్యాక్ బృందం సూచించిన విధంగా పూర్వ విద్యార్థులను కళాశాల అభివృద్ధిలో భాగస్వామ్యులను చేశారు. దానికి అనుగుణంగా న్యాక్ బృందం ఆధ్వర్యంలోనే పూర్వ విద్యార్థుల కమిటీ(అలుమ్ని)ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ కళాశాల అభివృద్ధిలో భాగంగా కళాశాలలోని లోపాలను గుర్తించింది. అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది. తరువాత న్యాక్ బృందం సందర్శించే నాటికి లోపాలను సరి చేయాలని సూచించింది. దానికి అనుగుణంగా అలుమ్ని కమిటీ కళాశాల అభివృద్ధికి కృషి చేసింది. కళాశాలలో క్యాంటిన్ ఏర్పాటు, ఇంకుడు గుంతల ఏర్పాటు, గార్డెన్ ఏర్పాటు చేయడంతో పాటు కూర్చోవడానికి గార్డెన్‌లో కుర్చీలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా పార్కింగ్ షెడ్‌లను ఏర్పాటు చేశారు. గత పరిశీలనలో గుర్తించిన లోపాలను సరి చేయడంలో అలుమ్ని కీలక పాత్ర పోషించింది.



### కళాశాలను ఏ గ్రేడ్‌లోకి తీసుకురావడమే లక్ష్యం



ప్రస్తుతం మన డిగ్రీ కళాశాల (బి) గ్రేడు ఉంది దానిని ఏ గ్రేడులోకి తీసుకు వచ్చేందుకు అలుమ్ని కమిటీ కృషి చేస్తుంది. పూర్వ విద్యార్థులంతా కళాశాల అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని కోరారు. అలాగే పూర్వ విద్యార్థులు సాధించిన విజయాలు సైతం న్యాక్ గ్రేడింగ్‌లో పరిగణలోకి తీసుకోనున్న దృష్ట్యా పూర్వ విద్యార్థులంతా హాజరై న్యాక్ బృందం పరిశీలన కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

\- అలుమ్ని కమిటీ ప్రధాన కార్యదర్శి వెంకట్

అనుదినం... జనస్వరం

# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్
కుమురంభీం
మంచిర్యాల
నిర్మల్

మంగళవారం 16 మార్చి 2021

# కళాశాల పనితీరు పట్ల హర్షం

- సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన న్యాక్ బృందం
- హాజరైన పూర్వ విద్యార్థులు
- విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్న న్యాక్ బృందం సభ్యులు

**నవతెలంగాణ-ఆదిలాబాద్‌అర్బన్**

ఆదిలాబాద్ డిగ్రీ కళాశాల పని తీరు, ఏర్పాట్లు బాగున్నాయని న్యాక్ బృందం చైర్మెన్ ప్రవీణ్ త్రివేది అన్నారు. సోమవారం డిగ్రీ కళాశాలలో న్యాక్ బృందం పర్యటించింది. ఉదయం కళాశాలలోని ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య, వారు సాధించిన విజయాలు, కొనసాగుతున్న కోర్సులు ఇతరాత్ర అంశాలన్నీ పరిశీలించారు. విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్వ విద్యార్థులతో సమావేశమై వారితో కళాశాల అభివృద్ధిపై సమీక్షించారు. కళాశాల పని తీరు, ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా న్యాక్ బృందం చైర్మెన్ డాక్టర్ ప్రవీణ్ త్రివేది మాట్లాడుతూ కళాశాల పనితీరు, ఏర్పాట్లు, విద్యార్థులు




వివిధ రంగాల్లో స్థిరపడ్డ తీరు బాగుందని అన్నారు. పూర్వ విద్యార్థుల కృషి బాగుందని తెలిపారు. కళాశాల అభివృద్ధికి అందరి సహకారం ఉంటేనే అభివృద్ధి సాధించవచ్చుని పేర్కొన్నారు. అలాంటి

మిగతా..2లో...


# కళాశాల పనితీరు పట్ల హర్షం


(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి ఈ కళాశాలలో జరుగుతోందని అన్నారు. అనంతరం పూర్వ విద్యార్థి పటాస్కర్‌ను శాలువా కప్పి సన్మానించారు. పూర్వ విద్యార్థులతో కలిసి కళాశాల అభివృద్ధికి సూచనలు చేశారు. అదేవిధంగా బృందం సభ్యులు గుర్తించిన లోపాలను సరిచేసుకోవాలని సూచించారు. న్యాక్ బృందం త్రిసభ్య కమిటీలో చైర్మెన్ జోద్‌పూర్‌లోని జైనారాయణ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ ప్రవీణ్ త్రివేది, సభ్యులు ప్రొఫెసర్ జుగల్ కిషోర్ మిశ్రా, గోపాల్ కల్కోటి ఉన్నారు. కార్యక్రమంలో అలుమ్ని కమిటీ అధ్యక్షులు బాలూరి గోవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏ.వెంకట్, నవీన్ యాదవ్, మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రతాప్‌సింగ్, అధ్యాపకులు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.





సాక్షి
ఆదిలాబాద్
ఆదివారం, 14, మార్చి, 2021

# కళాశాలకు (ఏ) గ్రేడ్ వచ్చేలా చూస్తాం

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలకు (ఏ) గ్రేడ్ వచ్చేలా కృషి చేస్తావుని కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం కళాశాల ప్రిన్సిపాల్‌తో కలిసి పూర్వ విద్యార్థులు ఏర్పాట్లను పరిశీలించారు. ఈనెల 15, 16న న్యాక్ బృందం కళాశాలలో వసతులను పరిశీలించనుందన్నారు. గత ఐదేళ్ల క్రితం న్యాక్ బృందం పర్యటించి (బీ) గ్రేడ్ కేటాయించిందన్నారు. అప్పటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి (ఏ) గ్రేడ్ వచ్చేలా కృషి చేస్తున్నామన్నారు. ఈనెల 15న మధ్యాహ్నం న్యాక్ బృందం పూర్వ విద్యార్థులతో సమావేశం నిర్వహించనుందని, విద్యార్థులందరూ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రతాప్‌సింగ్, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న పూర్వ విద్యార్థులు

సాక్షి
ఆదిలాబాద్
మంగళవారం । 16 । మార్చి । 2021

# డిగ్రీ కళాశాలలో న్యాక్ బృందం పర్యటన

- మౌలిక వసతులు, విద్యాబోధన పరిశీలన
- పూర్వ విద్యార్థులతో సమావేశం



మాట్లాడుతున్న న్యాక్ బృందం సభ్యులు

ఆదిలాబాద్‌టౌన్: కళాశాలల విద్యా ప్రమాణాలకు సంబంధించి పరిశీలన కోసం న్యాక్ బృందం సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలను సందర్శించింది. ఉదయం 8.30 గంటలకు న్యాక్ బృందం సభ్యులు కళాశాలకు చేరుకున్నారు. ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ క్యాడెట్లు బృందానికి స్వాగతం పలికారు. బృందం సభ్యులు వారి నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ ప్రతాప్‌సింగ్ గత ఐదు సంవత్సరాల విద్య ప్రమాణాలు, నాణ్యత పత్రాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కళాశాలలోని పది డిపార్ట్‌మెంట్లకు సంబంధించి న్యాక్ బృందం సభ్యులైన జై.నారాయణ్ వ్యాస్ యూనివర్సిటీ జోద్‌పూర్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పీసీ త్రివేది, ఒరిస్సాలోని భరంపూర్ యూనివర్సిటీకి చెందిన జుగల్ కిషోర్ మిగ్రే, ముంబాయ్ యూనివర్సిటీ నుంచి గోపాల్ కాల్కోటిలు వచ్చారు. కళాశాలలోని పది డిపార్ట్‌మెంట్లకు సంబంధించి అధ్యాపకులు బోధిస్తున్న తీరును వేర్వేరుగా పరిశీలించారు. ఎంత మందికి ఈ కళాశాల నుంచి ఉద్యోగాలు వచ్చాయనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలోని మౌలిక వసతులు, లైబ్రెరీ, జిమ్, బాస్కెట్‌బాల్ కోర్ట్, రూసా బిల్డింగ్, క్రీడా మైదానం, గార్డెన్, ల్యాబరేటరీ, టీఎస్‌కేసీ ల్యాబ్‌లు, అన్ని విభాగాలను పరిశీలించారు. మధ్యాహ్నం కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులతో సమావేశం అయ్యారు. సాయంత్రం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. వీరి వెంట కళాశాల ప్రిన్సిపల్ ప్రతాప్‌సింగ్, అధ్యాపకులు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలూరి గోవర్ధన్ రెడ్డి, వెంకట్, పూర్వ విద్యార్థులు తదితరులు ఉన్నారు.